ఎడిటర్ :
మంచె శరత్ చంద్ర
సంపుటి : 13
సంచిక : 252
పేజీలు : 5 వెల రూ. 2/-
బుధవారం
08 అక్టోబర్ 2025
PUBLISHED FROM :
HYDERABAD

AM న్యూస్
ప్రతిదినం ప్రత్యేకం
www.amnews7.com

## హైకోర్టు తీర్పుకు లోబడే గ్రూప్-1 నియామకాలు

స్టే ఇచ్చేందుకు నిరాకరించిన సుప్రీంకోర్టు..



2 లో

### పొన్నం, అడ్లూరి

# మధ్య వ్యవహారం

- పరస్పర విమర్శలతో వేడెక్కిన రాజకీయం
- సమన్వయంతో కలిసి ముందుకు వెళ్లాలన్న పిసిసి చీఫ్
- కాంగ్రెస్ అగ్రనేతలను కలిసి ఫిర్యాదు చేస్తానన్న అడ్లూరి



2 లో

### బిసి రిజర్వేషన్లపై

# నేడు హైకోర్టులో విచారణ

- మంత్రులు అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష
- అభిషేక్ సింఘ్వీతో తాజాగా చర్చ..

**ఏఎం న్యూస్, హైదరాబాద్,అక్టోబర్ 7:**
బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సామాజిక న్యాయం దిశగా చారిత్రాత్మక నిర్ణయంగా భావిస్తున్న ఈ వ్యవహారంలో ఏ మాత్రం నిర్లక్ష్యం జరగకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారు. బుధవారం హైకోర్టులో కేసు విచారణకు రానున్న సందర్భంగా మంత్రులు, న్యాయనిపుణలుతో చర్చించారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మిగతా 2లో..



## నగరంలో బస్ ఛార్జీల పెంపు దారుణం

- 9న ఛలో బస్ భవన్‌కు బిఆర్ఎస్ పిలుపు



2 లో

### పొన్నం ప్రభాకర్

## వెంటనే క్షమాపణలు చెప్పాలి

- పొన్నం మౌనం వహిస్తే అణగారిన వర్గాల ఐక్యతకు భంగం కలుగుతుంది
- సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ పైన జరిగిన దాడిని ఖండిస్తున్నాం
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ..



2 లో

# పత్తి రైతులకు అండగా ఉంటాం

- సిసిఐకి మాత్రమే పంటలను అమ్ముకోవాలి
- కేంద్రమంత్రి గిరిరాజ్‌తో కిషన్ రెడ్డి చర్చలు
- తెలంగాణలో 80 శాతం పత్తి కొనుగోళ్లు
- సిసిఐ ద్వారానే నేరుగా కొంటాం
- 122 కొనుగోలు సెంటర్ల ఏర్పాటు
- కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్

2 లో



# నవీన్ యాదవ్ వైపే మొగ్గు

- అధిష్టానానికి పేరు సిఫార్సు
- పోటీ నుంచి తప్పుకున్న బొంతు



2 లో

# పొన్నం, అడ్లూరి మధ్య వ్యవహారం

**ఏఎం న్యూస్, హైదరాబాద్,అక్టోబర్ 7:**
జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. మంత్రి పొన్నం వ్యాఖ్యలపై తాజాగా, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పందిస్తూ.. ఓ వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన పొరపాటును ఒప్పుకొని క్షమాపణ చెబితే పొన్నంకు గౌరవంగా ఉంటుందన్నారు. మాదిగలు అంటే మీకు అంత చిన్న చూపా, అని సీరియస్ అయ్యారు. అన్న మాటను సమర్థించుకుని ఇప్పటి వరకు రియాక్ట్ కాకుండా ఉన్నావంటే ఈ విషయం నీ విజ్ఞతకే వదిలేస్తున్నాను అని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. సహచర మంత్రిని, ఎస్సీ సామాజిక వర్గం నేతను ఆ మాట అంటుంటే చూస్తూ ఉంటావా అని మంత్రి వివేక్ వెంకటస్వామిని మంత్రి లక్ష్మణ్ కుమార్ నిలదీశారు. ఇక, మంత్రి పొన్నం ప్రభాకర్– అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎపిసోడ్ పై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ రంగ ప్రవేశం చేశారు. ఇద్దరు మంత్రులకు ఫోన్ చేసి ఇరువురు సంయమనం పాటించాలని చెప్పినట్లు సమాచారం. అడ్లూరినీ ఉద్దేశించి పొన్నం కామెంట్స్ చేశారని ప్రచారం.. అడ్లూరిని ఉద్దేశించి మాట్లాడలేదని పొన్నం వివరణ ఇచ్చారు. పొన్నం కామెంట్స్‌ని తప్పు పట్టిన మంత్రి శ్రీధర్ బాబు.. పార్టీకి, ప్రభుత్వానికి ఇది మంచిది కాదంటూ శ్రీధర్ బాబు హితవు పలికారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మనస్పర్థలపై పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ స్పందించారు. ఈ మేరకు మీడియం సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మహేష్ గౌడ్ ఫోన్ చేశారు. ఇద్దరు సమన్వయంతో కలిసి పని చేసుకోవాలని మహేష్ గౌడ్ సూచించారు. పొన్నం ప్రభాకర్ లాగా అహంకారంగా మాట్లాడటం తనకురాదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. మంత్రి వివేక్ లాగా తన దగ్గర డబ్బులు లేవని స్పష్టం చేశారు. తాను మంత్రి కావడం, ఆ సామాజిక వర్గంలో పుట్టడం తన తప్పా.. అని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో సోనియా, రాహుల్, ఖర్గే, మీనాక్షిని కలుస్తానని వివరించారు. తాను కుర్చీలో కూర్చుంటే వివేక్ లేచి వెళ్లిపోతున్నారని చెప్పారు. తాను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం తాను ఆదిలాబాద్ పర్యటనలో ఉన్నట్లు తెలిపారు.

హైదరాబాద్‌కు వచ్చిన వెంటనే కాంగ్రెస్ నేతలను కలుస్తానని అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు. తాను మాదిగ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని కాబట్టే మంత్రి పదవి వచ్చిందని అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. నేను మంత్రి కావడం.. మా సామాజికవర్గంలో పుట్టడం తప్పా? అని ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో విభేదాల నేపథ్యంలో ఆయన స్పందించారు. అయితే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్యలపై తాను స్పందించనని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అడ్లూరి లక్ష్మణ్‌తో విభేదాల నేపథ్యంలో ఆయన స్పందించారు. పీసీసీ అధ్యక్షుడు నాతో మాట్లాడారు.. అదే ఫైనల్. రహ్మత్‌నగర్ భేటీలో ఏం జరిగిందో ఆయనకు వివరించా. అడ్లూరి వ్యాఖ్యలపై నేను స్పందించను. పార్టీ పరంగా మాకు మహేశ్ గౌడ్ ఆదేశాలు శిరోధార్యం అని అన్నారు.

# బిసి రిజర్వేషన్లపై నేడు హైకోర్టులో విచారణ

(మొదటిపేజీ తరువాయి)
పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశం సామాజిక సమతుల్యతకు సంబంధించిన కీలకమైన అంశమని ప్రభుత్వం భావిస్తోంది. కేసు పురోగతిని గంట గంటకు పర్యవేక్షిస్తూ, న్యాయపరంగా ఏ మార్పులు వచ్చినా తక్షణమే వ్యూహాన్ని సవరించుకునేలా ప్రత్యేక టీమ్‌ను సీఎం రేవంత్ ఏర్పాటు చేశారు. న్యాయ పోరాటంతో పాటు రాజకీయ, సామాజిక వర్గాల మద్దతు కూడగట్టే ప్రయ త్నాలు కూడా సమాంతరంగా కొనసాగుతున్నాయి. సుప్రీంకోర్టు నుంచి హైకోర్టు దాకా ప్రతి దశలోనూ బీసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తన పూర్తి శక్తిని వినియోగిస్తోంది. సుప్రీం కోర్టు లో జరిగిన విచారణ సందర్భంగా తెలంగాణ తరఫున ప్రముఖ న్యాయ నిపుణులు అభిషేక్ సింఘ్వి, సిద్ధార్థ దవే లు హాజరై వాద నలు వినిపించారు. ఈ విచారణకు ముందే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశాలు ఇవ్వడంతో, డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి లతో కూడిన బృందం ఢిల్లీ వెళ్లి న్యాయ నిపుణులతో విస్తృతంగా చర్చించింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా భట్టి విక్రమార్క, మంత్రుల బృందం స్వయంగా సుప్రీం కోర్టు విచారణను ప్రత్యక్షంగా పర్యవేక్షించింది. ఈ క్రమంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సీని యర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వితో ఫోన్‌లో మాట్లాడారు. బుధ వారం హైకోర్టులో జరగనున్న బీసీ రిజర్వేషన్ల కేసు విచారణకు స్వయంగా హాజరై వాదనలు వినిపించాలని ఆయన కోరారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఢిల్లీలో సింఘ్విని కలసి ఇదే విషయమై విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత సున్నితమైన దని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా న్యాయస్థానంలో బలమైన వాదనలు వినిపించాలని వారు కోరారు. హైకోర్టులో జరగనున్న విచారణకు ముందు, కేసు పురోగతిపై సమగ్ర సమీక్ష జరపాలని సీఎం నిర్ణయించారు.

# పత్తి రైతులకు అండగా ఉంటాం



**ఏఎం న్యూస్, న్యూఢిల్లీ,అక్టోబర్ 7:**
పత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి భరోసా కల్పించారు. అన్నదాతలు తక్కువ ధరకు పత్తిని బయట అమ్మవద్దని.. ఆలస్యమైన సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి పంటని అమ్మాలని సూచించారు. 12 శాతం కంటే తక్కువ తేమ ఉన్న కాటన్ కార్పొరేషన్ కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పంటని అమ్మడానికి 122 పత్తి కొనుగోలు కేంద్రాలు ఉంటాయని.. ఎవరైనా రైతులను మోసం చేస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున రైతులకు అండగా ఉంటామని మాటిచ్చారు. పత్తిని చివరి వరకు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి చర్చించారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌కి విజ్ఞాపనలు అందజేశారు కిషన్‌రెడ్డి. పత్తిలో తేమ 12 శాతం మించకుండా ఉండాలని సూచించారు. కాటన్ కొనుగోలు విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. 122 సెంటర్లలో పత్తి కొనుగోలు జరుగుతోందని తెలిపారు. తేమశాతం కొలిచే మిషన్లు కొనుగోలు కేంద్రాల్లో ఉంటాయని వెల్లడించారు. రైతులకు అండగా 122 సెంటర్లలోని కమిటీలు ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర జోలి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ని తాను కలిశానని తెలిపారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలను వివరించానని పేర్కొన్నారు. తెలంగాణలో కేవలం పత్తి కొనుగోలు ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.65 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. తెలంగాణలో మౌలిక వసతులు పెంచాలని సూచించారు. కాటన్ ఉత్పత్తి కేంద్రాలు పెంచాలని దిశానిర్దేశర చేశారు. మహారాష్ట్ర కోలలో హై డెన్సిటీ ఎ÷–లాంటేషన్ చేస్తున్నారని, తెలంగాణలో ఎందుకు చేయడం లేదని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తనను అడుగుతు న్నారని చెప్పుకొచ్చారు. రైతుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. పత్తిలో తేమశాతం తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సూచించారు కిషన్‌రెడ్డి.
రైతుల్లో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన తీసుకురావాలని కోరారు. అందరూ ఒకేసారి పత్తిని జిన్నింగ్ మిల్స్‌కి తీసుకురావడంతో పంట కొనుగోలు చేయడంలో ఇబ్బంది ఏర్పడుతోందని వివరించారు. ఆన్‌లైన్‌లో ముందస్తుగానే పత్తిని ఏరోజు తీసుకువస్తారనేది రిజిస్టర్ చేసుకుంటే సమస్య ఉండదని చెప్పుకొచ్చారు. సీసీఐ నుంచి నేరుగా రైతుల ఖాతాకు డబ్బు వెళు ్తుందని స్పష్టం చేశారు. ఇతర దేశాల్లో కాటన్ రేటు తక్కువగా ఉందని తెలిపారు. ఉపాధి హామీ నిధులని పత్తిలో తేమ తగ్గించేందుకు రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేయాలని సూచించారు. మహారాష్ట్ర అకోలాలో హై డెన్సిటీ ఎ÷–లాంటేషన్ ద్వారా ఉత్పత్తి పెరిగి రైతుల ఆదాయం పెరుగుతోందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కిషన్‌రెడ్డి సూచించారు.
తెలంగాణలో 80 శాతం పత్తిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ స్పష్టం చేశారు. తెలంగాణలో 20 లక్షల మంది పత్తి రైతులు ,18 లక్షల హెక్టార్లలో పత్తి పంట పండిస్తున్నారని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు సహకారం ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. పత్తి రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఒక అప్లికేషన్ ప్రారంభించిదని... రైతులు అందులో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. మంగళవారం కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. అనంతరం మీడియాతో గిరిరాజ్ సింగ్ మాట్లాడారు. గతంలో పత్తిని ఎంత సేకరించామో.. ఈ ఏడాది కూడా అలానే పత్తిని సేకరిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో పత్తి కొనుగోళ్ల కోసం గతేడాది 110 సెంటర్లు ఉన్నాయని.. ఇప్పుడు122 సెంటర్లు ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తనను కోరారని చెప్పుకొచ్చారు. గతంలో ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగం అయ్యాయని.. ఇప్పుడు కూడా దుర్వినియోగం అవుతున్నాయని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడమే కాదని.. రాష్ట్ర రైతాంగానికి మద్దతుగా తెలంగాణ ప్రభుత్వం నిలవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తమ బాధ్యత నుంచి ఎందుకు తప్పుకుంటుందని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి ఎంత పత్తి ఉత్పత్తి అయితే అంత కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు స్మార్ట్ ఫోన్స్ లేకుండానే నిధులు వెళ్తున్నాయా అని ప్రశ్నించారు గిరిరాజ్ సింగ్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013 నుంచి 2014 వరకు రూ.12, 500 కోట్ల పత్తి కొనుగోళ్లు చేస్తే.. ప్రస్తుతం రూ.73,000 కోట్ల పత్తి కొనుగోళ్లు జరిగాయని వెల్లడించారు. రూ. 65 వేల కోట్ల పత్తి కొనుగోళ్లు కేవలం తెలంగాణ నుంచే జరిగాయని వెల్లడించారు. ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అన్నదాతల ఆదాయం రెట్టింపు చేసేందుకు చర్యలు చేపట్టామని ఉద్ఘాటించారు. 2014లో క్వింటా పత్తి ధర రూ.3,700లు ఉంటే.. ఇప్పుడు క్వింటా రూ.7,710ల ధర ఉందని నొక్కిచెప్పారు. మరో గ్రేడ్ రకం గతంలో క్వింటా రూ. 4 వేలు ఉంటే.. ప్రస్తుతం క్వింటా రూ. 8,110లుగా ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు మద్దతుగా నిలవాలని సూచించారు. పత్తిలో తేమ శాతాన్ని తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ స్థాయిలో ఓ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు మద్దతుగా నిలవాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం క్వాలిటీ సీడ్స్ ఇవ్వాలని గిరిరాజ్ సింగ్ సూచించారు.

# పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి

**ఏ ఎం న్యూస్ ఓయూ:**
మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్‌ని అవమానించేలా వ్యాఖ్యలు చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తక్షణమే క్షమాపణలు చెప్పాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్ కళాశాల ముందు నిర్వహించిన మీటిలో మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన కట్లూర్ లక్ష్మణ్ ఉద్దేశించి దున్నపోతు అనే మాటను ఉపయోగించి మాట్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇలాంటి అహంపూరిత వ్యాఖ్యల వల్ల దళితులు , బలహీన వర్గాల మధ్య దూరం పెరుగుతుందని అన్నారు. ఈ విషయాన్ని అర్థం చేసుకొని జరిగిన తప్పును సరిసిద్దుకునే విధంగా వెంటనే పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఇప్పటికే పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారు తప్పు జరిగింది వాస్తవమేనని అంగీ కరించి పున్నం చేత క్షమాపణ చెప్పించే విధంగా చూస్తామని తెలిపారని అన్నారు. పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యచరణను తీసుకోవలసి వస్తుందని అన్నారు మాకు ఆత్మగౌరవమే ముఖ్యమని అన్నారు ఆత్మగౌరవ విషయంలో రాజీ పడే ప్రసక్తి ఉండదు అనే విషయం స్పష్టం చేశారు. కార్యక్రమం మైనార్టీ వర్గాలకు చెందిన ఆయనప్పటికీ ఆ శాఖ మంత్రిగా అట్లూరు లక్ష్మణ్ కుమార్ ఉండగా వాటి మీద పొన్నం ప్రభాకర్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోక్యం ఎందుకు అలాగే కార్మిక శాఖ మంత్రి ఉన్న వివేక్ జోక్యం ఎందుకు జరిగిందో ముఖ్యమంత్రి పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ శాఖలో వేరే మంత్రులు జోక్యం చేసుకుంటే పున్నం సహించగలుగుతాడా అలాగే కార్మిక శాఖలో వేరే మంత్రు లు జోక్యం చేసుకుంటే వివేక వెంకట్ స్వామి సహించగలుగుతారా తెలుసుకోవాలని అన్నారు. లక్ష్మణ్ కుమార్‌ని దూషిస్తున్న సమ యంలో పక్కనే ఉన్న వివేక్ మౌనంగా ఉండడం ఆయన దుర్మార్గ మైన మనస్తత్వానికి అద్దం పడుతుందని అన్నారు నిజంగా వివేక్ లో దళిత స్పృహ ఉంటే సాటి దళిత మంత్రిని అలా అనకూడదని వెంటనే ఖండించాల్సిన అవసరం ఉండేది కానీ వివేకలో ఆస్పృహ లేదని అర్థమైంది. వివేక్ వెంకటస్వామి మాదిగలను పోర్చుకోలేక పోతున్నాడని అన్నాడు కాక జయంతి వేడుకల్లో అన్ని వర్గాలను ఆహ్వానించిన వివేక్ వెంకటస్వామి ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి అయిన లక్ష్మణ్ కుమార్ ను ఎందుకు ఆహ్వానించలేదని ప్రశ్నించారు. వివేక్‌లో దళిత సుహా సోదర సోదర కనుమరుగైందని అన్నారు. ఉమ్మడిగా దళితులకు రావలసిన హక్కులను సాధించడం కోసం అందని కలుపుకోవాల్సిన బాధ్యత ఉన్న వివేక్ సోయి లేకుండా వ్యవహరిస్తున్నాడని అన్నారు. బీసీలకు ఇస్తున్న 42 శాతం రిజర్వేషన్లను మాదిగజాతి సంపూర్ణంగా స్వాగతిస్తుం దని అన్నారు ఎంఆర్పీఎస్ ఉద్యమం మొదటి నుండి బీసీలకు 50 శాతం వాటా రావాలని కోరుతుందని అన్నారు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల ఐక్యతను కోరుకుంటున్నామని అన్నారు. అగ్రకుల పేదలకు రిజర్వేషన్లు ఇవ్వడాన్ని స్వాగతించినట్లుగానే బీసీలకు ఇస్తున్న 42 శాతం రిజర్వేషన్లను సమాజంలోని అన్ని వర్గాలు స్వాగతించాలని పిలుపునిచ్చారు.సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ మీద జరిగిన దాడిని ఖండిస్తున్నామని అన్నారు. గవాయ్ దళితుడు కావడం వలనే కొన్ని ఆధిపతశక్తులు జీర్ణించుకోలేకపో తున్నాయని అందులో భాగంగానే చెప్పులతో దాడికి తెగబడే పరిస్థితికి వచ్చా రని స్థానంలో ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారు ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ,రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, జాతీయ ఉపాధ్యక్షులు తోకల చిరంజీవి మాదిగ,జాతీయ కార్య దర్శి పల్లెర్ల సుధాకర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివ కుమార్ మాదిగ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నపాల మహేష్ మాదిగ, సీనియర్ నాయకులు ఏడవెల్లి అజయ్ మాదిగ,ప్రధాన కార్యదర్శి దావు ఆదిత్య మాదిగ,మంద అనీల్ మాదిగ,మహేంద్ర మాదిగ, మామిడి ప్రశాంత్ మాదిగ,రవి కుమార్ మాదిగ,అజయ్ కుమార్ మాదిగ,కొమ్ము తిరుపతి మాదిగ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వం ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి

**- ఎంపీ రఘునందన్ రావు..**

**ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :**
ప్రభుత్వం ప్రకటించిన స్మశాన వాటిక కు సంబంధించిన ప్రాంతాలలో ఎర్రగడ్డ డివిజన్ బ్రిగేట్ అపార్ట్మెంట్ వాసవి ప్రకటించినబృందావనం జనప్రియ మొదలగు అపార్ట్మెంట్ల మధ్య నుండి వెళ్లే దారిలో అపార్ట్మెంట్ ల వెనకాల ఉన్న స్థలంలో స్మశాన వాటికను ఏర్పాటు చేయవద్దని అపార్ట్మెంట్ వాసుల సమక్షంలో సుమారుగా 1000 మంది పాల్గొని ప్లకార్డులు పట్టుకొని ఇచ్చిన ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలని మా స్థలం పక్కనే స్మశాన వాటికను ఏర్పాటు చేయవద్దని గట్టిగా పిలుపునిస్తూ ధర్నా చేశారు ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ పార్ల మెంట్ సభ్యులు రఘునందన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేను మీకు అండగా ఉంటానని, స్మశాన వాటిక ఏర్పాటు తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, రోడ్డు మీద గుంతలు ఉన్న ప్రాంతాలను, రోడ్డుమీద ఉన్న ట్రాఫిక్ సమస్యను,అదే విధంగా వీధిలైట్లు గురించి పట్టించుకోవాలని కోరిన పట్టించుకోని ప్రభుత్వం త్వరలో జరగబోయే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గురించి తొందరగా జీవో పాస్ చేసి హడావుడిగా ఉత్తర్వులు ఇచ్చి ఈ విధంగా చేయడం సరియైన చర్య కాదని ఆయన అన్నారు ఈ స్మశాన వాటిక ఆపడం కోసం ఎంత దూరమైనా వెళతానని, భారతీయ జనతా పార్టీ మీకు అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు లంకాల దీపక్ రెడ్డి పాల్గొన్నారు వీరితోపాటు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా జనరల్ సెక్రటరీ డి.ప్రేమ్ కుమార్, బ్రిగేడ్ అపార్ట్మెంట్ అధ్యక్షుడు విష్ణువర్ధన్, సెక్రటరీ శ్యామ్ కుమార్, బ్రిగేడ్ మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తో పాటు వాసవి బృందావనం ప్రెసిడెంట్ హనుమంతరావు జనప్రియ మాజీ అధ్యక్షుడు వెంకట నరసింహారావు పాల్గొన్నారు భారతీయ జనతా పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రసన్న కుమారి పార్టీ కార్యకర్తలను తీసుకొని వెళ్లి అపార్ట్మెంట్ వాసుల లోని మహిళలని కలిసి బిజెపి మీతో ప్రయాణం చేస్తుందని భరోసా కల్పించారు. జూబ్లీహిల్స్ బీజేపీ పార్టీ సీనియర్ నాయకురాలు జె. కీర్తి రెడ్డి, డాక్టర్ పద్మా వీరపనేనితో పాటు ఆలపాటి లక్ష్మి నారాయణ, సాయి ( యూసుఫ్ గూడా డివిజన్ బీజేపీ నాయ కులు), వెంకటేష్( ఎర్రగడ్డ డివిజన్ బిజెపి నాయకులు), వివిధ హోదాల నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళ నాయకు రాళ్లు పాల్గొన్నారు స్థానిక నాయకురాలైన సెన్సార్ బోర్డు మెంబర్ సునీత స్థానికులతో కలిసి స్మశాన వాటిక ప్రదేశాన్ని వీక్షించారు ఎర్రగడ్డ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ తో పాటు సోషల్ మీడియా నాయకులు గణేష్, పాల్గొన్నారు.

# నగరంలో బస్ ఛార్జీల పెంపు దారుణం

**ఏఎం న్యూస్, హైదరాబాద్,అక్టోబర్ 7:**
ఆర్టీసీ చార్జీల పెంపునకు నిరసనగా ఈ నెల 9వ తేదీన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఛలో బస్ భవన్కి పిలుపునిచ్చింది. ఛార్జీల పెంపు పేదలపై భారం పడుతందని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఛలో బస్ భవన్ ధర్నాలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో సహా.. బీఆర్ఎస్ నేతలు పాల్గొంటారని తెలిపారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు. నందినగర్ నుంచి కేటీఆర్.. మెహిదీపట్నం నుంచి హరీశ్‌రావు బస్సులో ప్రయాణం చేసి బస్ భవన్‌కి చేరుకుంటారని చెప్పుకొచ్చారు తలసాని శ్రీనివాస్ యాదవ్. పెంచిన బస్సు చార్జీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం అంటూనే.. వాళ్ల కుటుంబ సభ్యులపై భారం వేయడం అన్యాయమని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి కోల్పోయిన వారి సంఖ్యనే ఎక్కువని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ పడిపోయిందని ఆరోపించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా చెప్పిందని గుర్తుచేశారు తలసాని శ్రీనివాస్ యాదవ్. గౌలిగూడ బస్ డిపోను రూ.400కోట్లకు ప్రైవేట్ వాళ్లకి ఇచ్చారని ఆరోపించారు. మియాపూర్, ఉప్పల్‌తో సహా.. వివిధ డిపోలను ప్రైవేటీకరణ చేయబోతున్నారని విమర్శించారు. ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసి కార్మికులను ముంచాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చూస్తోందని ధ్వజమెత్తారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను స్వాగతిస్తున్నామని.. కానీ ఆర్టీసీ డ్రైవర్లతోనే ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాలు నడపడానికి ఆర్టీసీ ఉద్యోగులకు ట్రైనింగ్ ఇవ్వాలని సూచించారు.

# నవీన్ యాదవ్ వైపే మొగ్గు

**ఏఎం న్యూస్, హైదరాబాద్,అక్టోబరు7 :**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్ కి లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై పార్టీ శ్రేణులతో మంగళవారం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో నవీన్ యాదవ్ వైపు సీఎం రేవంత్ రెడ్డి మొగ్గు చూపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో నుంచి తప్పుకున్నట్లు బొంతు రామ్మోహన్ ప్రకటించారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని కాంగ్రెస్ హై కమాండ్ నిర్ణయిస్తుందని బొంతు రామ్మోహన్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తాను పనిచేస్తానని బొంతు రామ్మోహన్ ప్రకటించారు. మరోవైపు.. జూమ్ సమావేశంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ సెక్రటరీలు, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై చేసిన సర్వే రిపోర్టులు , అభ్యర్థుల సామాజిక అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. అయితే, రెండు పేర్లతో ఏఐసీసీకి సిఫారసు చేయాలని నేతలు నిర్ణయం తీసుకున్నారు.

# హైకోర్టు తీర్పుకు లోబడే గ్రూప్-1 నియామకాలు

**ఏఎం న్యూస్, న్యూఢిల్లీ,అక్టోబరు7 :**
తెలంగాణ గ్రూప్–1 నియామకాలపై అడ్డంకులు తొలిగాయి. దీనిపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీంతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఊరట లభించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని స్పష్టం చేసింది. గ్రూప్–1 నియామకాలపై ఇటీవల హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై పలువురు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులకు అనుగుణంగా.. ఎంపికైన వారికి నియామక పత్రాలు అందిచడంపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయమాల్య బాగ్చిల ధర్మాసనం విచారణ జరిపింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై డివిజన్ బెంచ్ మధ్యంతర ఆదేశాలు ఇవ్వడంపైనా అభ్యర్థుల తరఫు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. వాదనల అనంతరం.. స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసుకు సంబంధించిన ప్రధాన పిటిషన్లన్నీ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో ఈనెల 15న విచారణకు రానున్న నేపథ్యంలో జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. ఈలోగా చేపట్టిన నియామకాలన్నీ రిట్ అప్పీల్స్‌పై ఇచ్చే ఫలితానికి లోబడి ఉంటాయని, హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పాటించాలని సుప్రీంకోర్టు సూచించింది. అవకాశం ఉన్నంత త్వరగా పిటిషన్లపై విచారణ ముగించి తగిన ఆదేశాలు ఇవ్వాలని ధర్మాసనం సూచించింది. ఈ కేసుకు ప్రాధాన్యత ఇచ్చి విచారణ పూర్తి చేయాలని సూచిస్తూ.. సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై విచారణను ధర్మాసనం ముగించింది.

# ఘనంగా తలసాని జన్మదిన వేడుకలు

**ఏ ఎం న్యూస్/ హైదరాబాద్ :**



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదినం సందర్భంగా బి ఆర్ఎస్ ఆర్ఎస్ సీనియర్ నాయకుడు సాధం బాలరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో సీతాఫలమండి, మెడిబావి లోని రెయిన్బో హోమ్ లో అన్నప్రాసదా వితరణ చేసారు ఈ సందర్భంగా బాలరాజ్ యాదవ్ మాట్లాడుతూ తలసాని శ్రీనివాస్ యాదవ్ కు సికింద్రాబాద్ నియోజకవర్గం కు ఉన్న అవినాబావ సంబంధం ఉందని శ్రీనివాస్ యాదవ్ గారు మొట్టమొదటిగా సికింద్రాబాద్ నియోజకవర్గం నుండే ఎమ్మెల్యేగా గెలుపొందే అసెంబ్లీ లో అడుగుపెట్టారని గుర్తు చేసారు, ఈ కార్యక్రమం లో గుర్రం పవన్ కుమార్ గౌడ్, ముత్యాల గీతా, బాబురావు, శైలందర్, సునీల్ ముదిరాజ్, కృష్ణ, సాగర్, అజిజ్, శివరాజు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పురస్కార గ్రహీత రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్‌కు ఘన సన్మానం





ఏ ఎం న్యూస్, కూకట్పల్లి : అమెరికా కాలిఫోర్నియా గ్లోబల్ యూనివర్సిటీ వారు తెలంగాణ రాష్ట్ర సగర సంగం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ కు డాక్టరేట్ పురస్కారం ప్రకటించారు. ఈ నేపథ్యంలో జగద్గిరిగుట్ట సగర సంఘం వారు వెంకటేశ్వర్ నగర్ సగర సంగం కార్యాలయంలో ఉప్పరి శేఖర్ సాగర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సగర సంగం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సగర జాతి అభ్యున్నతి కోసం నిరంతరం పాటు పడుతుండడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలలో తన వంతు పాత్ర పోషిస్తూ పలువురి మన్ననలు పొందిన ఉప్పరి శేఖర్ సాగర్ కు డాక్టరేట్ రావడం అభినందనీయ మనీ అన్నారు. అనంతరం శేఖర్ సాగర్ మాట్లాడుతూ తాను చేసిన సేవ సామాజిక కార్యక్రమాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సగరుల సహకారంతో తాను ఈ అవార్డును పొందినట్లు చెప్పారు. నిరంతరం సగర జాతి అభ్యున్నతి కోసం పాటుపడతానని తనంతనను నిరంతరం ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం సగర సంగం అధ్యక్షులు నగరాల రామకృష్ణ సాగర్ ప్రధాన కార్యదర్శి వేముల సుదర్శన్ సాగర్, కోశాధికారి ఎమ్మెస్ భీమయ్య సాగర్, రాష్ట్ర నాయకులు సిహెచ్ శ్రీనివాస్ సాగర్, ఎస్ గంగాధర్ సాగర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సగర మహిళా సంఘం వారు శేఖర్ సాగర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సాగర సంగం అధ్యక్షులు మోడల రవి సాగర్, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట రాములు సాగర్, గౌరవ అధ్యక్షులు ఆస్కాని వెంకటస్వామి సాగర్, రాష్ట్ర నాయకులు కే పి రామ్ సాగర్, కేపీ రాములు సాగర్, ఎం రాములు సాగర్, ఆస్కానీ శ్రీనివాస సాగర్, మహిళా సంఘం నాయకులు గౌని కుసుమమ్మసాగర్, ఆర్‌డి శాంత, సిహెచ్‌జ్యోతిసాగర్ పాల్గొన్నారు.

## నూతన డిజిపి బి. శివధర్ రెడ్డికి సన్మానం

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన బి. శివధర్ రెడ్డిని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర అధ్యక్షుడు పిసాటి. జంగారెడ్డిలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు గాను పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా డిజిపి బి. శివధర్ రెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్యేకు ప్రజల మీద ప్రేమ కాదు, అది ఎన్నికల ఎత్తుగడ

### - కాంగ్రెస్ నేత ఎం.యుగంధర్ రెడ్డి

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



ఫిరోజ్ గూడా కమాన్ నిర్మాణంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర నిర్లక్ష్యం కావాలనే చేసి తాను అనుకున్న పథకం ప్రకారమే తాజాగా కమాన్ నిర్మాణం పూర్తి చేశాడని, ఇది కేవలం త్వరలో జరగబోయే కార్పొరేటర్ ఎన్నికలకు సంబంధించిన ఎత్తుగడలే తప్ప ప్రజల మీద ఆయనకు నిజమైన ప్రేమ లేదని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ నిధులు వెచ్చించి నిర్మించినట్లయితే నిధులు రావడంలో ఆలస్యం జరుగు తుంద నీ కానీ ఎమ్మెల్యే తన జేబులో నుండి సొంతంగా డబ్బు ఖర్చుచేసి నిర్మాణం చేపట్టడంలో ఆలస్యం ఎందుకు జరిగిందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే తలచు కుంటే కమాన్ నిర్మాణం వ్యయానికి సంబంధించి సదరు నిర్మాణదారుడికి ఒకే సారి డబ్బు చెల్లించ గల సత్తా ఉందన్నారు. కానీ అలా చేయకుండా నిర్మాణంలో ఆలస్యం చేస్తే ప్రజలు సార్ కమాన్ నిర్మాణం ఏమైంది, జర చూడండి సార్ అని బ్రతిమిలాడుకునే పరిస్థితికి తీసుకెళ్లాడని తెలిపారు. స్థానిక ఫిరోజ్ గూడా నివాసితులు అందరికీ ఈ విషయం తెలుసునని అన్నారు. ఇది నిజమా కాదా, ఎమ్మెల్యే చెప్పాలి అని ప్రశ్నించారు. స్థానిక ప్రజలు గానీ, లేక ఇంకా వేరే ఏ ప్రజలైనా సరే ఒక్కసారి ఆలోచించాలన్నారు. ఎమ్మెల్యే దగ్గర డబ్బులు లేవా? ఉన్నాయా? డబ్బులు లేక పోతే మరి ఎందుకు సొంత నిధులతో నిర్మిస్తానని మాట ఇచ్చావు, డబ్బులు ఉంటే మరి ఒకేసారి పేమెంట్ చేస్తే సరిపాయె, చకచకా పనులు పూర్తి అయి ఒక మూడు నెలల లోపాలనే కమాన్ నిర్మాణం పూర్తి అయి ఉండేది, ఇప్పుడు ఏకంగా రెండు సంవత్సరాలు ఎందుకు పట్టిందని యుగంధర్ రెడ్డి ప్రశ్నించారు.

## ఆల్విన్ కాలనీలో బోయ కిషన్ ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ జన్మభూమి కాలనీలో స్థానిక నాయకులు బోయ కిషన్ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిఏసి చైర్మన్ పరికెపూడి గాంధీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వాల్మీకి జయంతి ని పర్గత్ దివస్ అని కూడా పిలుస్తారనీ వాల్మీకి మహర్షి గొప్ప వ్యక్తి అని, సంస్కృత సాహిత్యంలో పేరెన్నికగల కవి అని, రామాయణాన్ని వ్రాశాడని,ఈయన్ని సంస్కృతభాషకు ఆదికవిగా గుర్తిస్తారు అన్నారు. ఇతడే శ్లోకమనే ప్రక్రియను కనుగొన్నాడ నీ ప్రచేతసుని పుత్రుడు కాబట్టి అతడు ప్రాచేతసుడు అని కూడా ప్రసిద్ధం అని గాంధీ తెలియచేశారు. వాల్మీక రామాయణంగా అందరికీ తెలిసిన వాల్మీకంలో 23వేల శ్లోకాలు 7 కాండాలుగా (ఉత్తరకాండ సహా)విభజించబడి ఉన్నాయి. రామాయణంలో 4 లక్షల ఎనభై వేల పదాలు ఉన్నాయి. ఇది మహాభారత కావ్యంలో దాదాపుగా పావు వంతు భాగం అని, రామాయణం భారతీయ వ్మాయంలో ఆదికావ్యంగాను, దానిని సంస్కృతంలో రచించిన వాల్మీకి మహాముని ఆదికవిగాను సుప్రసిద్ధం అని, గొప్ప కవి అని , ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శం, స్ఫూర్తిదాయకం అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఎగురవేయటమే లక్ష్యంగా పనిచేయాలి

### - మాగంటి సునీతతో పువ్వాడ అజయ్

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



రాష్ట్ర మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ని జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థురాలు మాగంటి సునీత మంగళవారం మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిశారు. ఈ కార్యక్రమంలో మాగంటి సునీత తో పాటు యూసఫ్ గూడా డివిజన్ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, వెంగళరావు నగర్ కార్పొరేటర్ డివిజన్ దేదీప్య విజయ్, సీతాఫల్ మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ, అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి, బుద్ధ నగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజలు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాగంటి సునిత తో రాబోయే రోజుల్లో జరిగే ఉప ఎన్నికలో జూబ్లీహిల్స్ గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.

## పోలీసులకు వివరణ ఇస్తున్న జనరల్ సెక్రటరీ డి. ప్రేమ్ కుమార్

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :




ఎర్రగడ్డ డివిజన్ లోని బ్రిగేడ్, బృందావనము, జనప్రియ అపార్ట్మెంట్ వాసుల ఆహ్వాన మేరకు భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తున్న సమయంలో అపార్ట్మెంట్ వెనకాల నుండి వారి నివాసాలకు చేరుకుంటున్న మహిళలను పోలీస్ యంత్రాంగం ఆపుతున్న దృశ్యం చూసి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా జనరల్ సెక్రెటరీ ప్రేమ్ కుమార్ పోలీసుల దగ్గరికి వెళ్లి వారి నివాసాలకు వాళ్లు వెళ్తుంటే మీరు ఆపడం సరైన పద్ధతి కాదని అన్నారు ప్రేమ్ కుమార్ పోలీస్ అధికారులకు వివరణ ఇచ్చి వారిని పోలీస్ వలయం నుండి వారి నివాసాలకు పంపారు.

## నాచారం, ఓయూ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని అధ్యక్షుడు గణేష్‌ను సన్మానించిన మంద కృష్ణ మాదిగ

ఏ ఎం న్యూస్ ఓయూ:



ఇటీవల ఎన్నికైన నాచారం, ఓయూ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ప్రత్యేకంగా అభినందించారు. మంగళవారం ఓయూ క్యాంపస్ కు వచ్చిన మందకృష్ణ మాదిగను ప్రెస్ క్లబ్ బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఓయూ నాచారం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు గణేష్ ను కృష్ణ మాదిగ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న మీడియా ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని కృష్ణ మాదిగ సూచించారు. చట్టాలు తెలిసినప్పుడే ప్రశ్నించగలుగుతారని అప్పుడే తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు విశ్వం గౌడ్, కిరణ్, రాజు, పనింద్ర చారి, జాఫర్, విజయ్, తిరుమలరెడ్డి, వెంకట్, జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఓయూలో ప్రొఫెసర్ల ప్రమోషన్లను రీ షెడ్యూల్ చేయాలి

ఏ ఎం న్యూస్ ఓయూ:

ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన అధ్యాపకుల ప్రమోషన్లలో దాదాపు 46 మంది అధ్యాపకులకు అన్యాయం జరిగిందని పలువురు అధ్యాపకులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు మంగళవారం మందకృష్ణ మాదిగను కలిసి తమకు జరిగిన అన్యాయంపై చర్చించారు. నేను నిన్ను పోరాటం అండగా ఉండాలని కృష్ణమాగాన్ని కోరారు. ఈ విషయమై యునివర్సిటీ వైస్ ఛాన్సర్ స్పందించి అధ్యాపకులందరికీ తగిన న్యాయం చేయాలని కోరారు కృష్ణమాదిగ ను కలిసిన వారిలో అధ్యాపకులు రోజా రాణి, నతనియల్, అపర్ణ, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## జస్టిస్ గవాయి పై దాడిని ఖండించిన ఓయూ ఆర్ట్స్ కాలేజ్‌లో ఓయూ ప్రొఫెసర్లు నల్ల రిబ్బన్స్ ధరించి నిరసన వ్యక్తం చేశారు..

ఏ ఎం న్యూస్ ఓయూ:



నల్ల రిబ్బన్లు ధరించి ఆర్ట్స్ కాలేజ్ లో ప్రొఫెసర్ల నిరసన తెలిపారు. జస్టిస్ గవాయి పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు జస్టిస్ గవాయిపై దాడి అంటే ప్రజాస్వామ్యం పై దాడి చేసినట్టే అని ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాసిం ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో సమ్యమనం కోల్పోతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి అన్నారు. మేధావులు ఆలోచించాల్సిన అవసరం ఉంది డిమాండ్ చేశారు.గతంలో ఇందిరా గాంధీ ప్రధాని పదవి పోవడానికి కూడా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది అన్నారు.అప్పుడు కూడా ఇలాంటి ఘటనలు జరగలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. కాసిం, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ. కొండా నాగేశ్వర్, ఆచార్యులు ప్రొ. తలత్ సుల్తానా, ప్రొ. లావణ్య, ప్రొ. డైసీ, ప్రొ. మాయాదేవి, ప్రొ. విజయ, డాక్టర్ వంశీధర్, ప్రొ. చల్లమల్ల, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## హక్కులు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి ఏసీపి జగన్

నాచారం ఓయూ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని అభినందించిన ఎసిపి

ఏ ఎం న్యూస్ ఓయూ:




ఇటీవల ఎన్నికైన నాచారం ఓయూ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఉస్మానియా యూనివర్సిటీ డివిజన్ ఎసిపి జగన్ అభినందించారు. మంగళవారం ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు రాజు నేతృత్వంలో క్లబ్ అధ్యక్షులు గణేష్ ఉపాధ్యక్షులు విశ్వం గౌడ్, ఫణింద్ర చారి, ప్రధాన కార్యదర్శి కిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, సమక్షంలో క్లబ్బు సభ్యులు ఏసీపి కార్యాలయంలో ఏసీబీ జగన్, ఉస్మానియా యూనివర్సిటీ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్లబ్బు సభ్యులను ఏసీపి జగన్ శాలువతో సత్కరించి అభినందించి మాట్లాడారు. ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న మీడియా ప్రజా సమస్యలపై దృష్టి చారించి ప్రభుత్వం ద్వారా పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. హక్కులు చట్టాల పైన ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సూచించారు. చట్టాలు తెలిసినప్పుడే ప్రశ్నించగలుగుతారని అప్పుడే తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు విశ్వం గౌడ్, రాజు, పనింద్ర చారి, జాఫర్, విజయ్, తిరుమలరెడ్డి, వెంకట్, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కార్పొరేటర్ సీ.ఎన్. రెడ్డి..

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :




ఎప్పటినుంచో మైనారిటీ నాయకులు కోరిన స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించినందుకు(జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలోని రహమత్ నగర్ డివిజన్, షేక్పేట్ డివిజన్,ఎర్ర గడ్డ డివిజన్ ) కృతజ్ఞతగా రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి సమక్షంలో మంగళవారం శ్రీరామ్‌నగర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చిత్రపటానికి మైనారిటీ నాయకులు పాలాభిషేకం చేశారు.



### వైద్య విద్యలో ప్రాథమిక కోర్స్ పై

## గాంధీలో మూడు రోజుల శిక్షణ

### - తెలంగాణలోని 25 మెడికల్ కాలేజీల సూపరిండెంట్స్, ప్రిన్సిపల్స్ హాజరు

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్ : మెడికల్ ఎడ్యుకేషన్‌లో ప్రాథమిక కోర్సు (బీసీఎంఈ) మూడు రోజుల శిక్షణ కార్యక్రమం రీజినల్ సెంటర్ సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజీలో మంగళవారం గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.ఇందిరా, గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వాణి లు ప్రారంభించారు. ఈ శిక్షణ శిభిరం ఈనెల 10 వరకు జరగనుంది. తెలంగాణలోని 25 మెడికల్ కాలేజీలకు చెందిన ప్రిన్సిపాల్స్, సూపరింటెండెంట్లు,ఎంఈయూ, సీసీ సభ్యులు పాల్గొంటారు. ఇది దేశవ్యాప్తంగా మెడికల్ విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశ్యంతో ఎన్‌ఎంసీ ప్రవేశపెట్టిన సీబీఎంఈ (కంపిటెన్సీ ఆధారిత మెడికల్ ఎడ్యుకేషన్) లో భాగంగా నిర్వహించబడుతుందని రీజినల్ సెంటర్ కన్వీనర్ డా.మాదల కిరణ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.రాజారావు, అసిఫాబాద్ ప్రిన్సిపాల్ డా.లక్ష్మీ, వైస్ ప్రిన్సిపాల్స్ డా.రవిశేఖర్ రావు,డా.రాజారామ్, కో కన్వీనర్ డా.సుభోద్ కుమార్, ఎంఈయూ మెంబర్స్ పాల్గొన్నారు.

### గాంధీ సూపరింటెండెంట్‌ను కలిసిన

## బీజేపీ యువమోర్చా నేత మర్రి పురు రవ రెడ్డి

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్ :



గాంధీ ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్‌గా ఇటీవల నియమితులైన డా.ఎన్.వాణిని బీజేపీ యువమోర్చా రాష్ట్ర నాయకులు మర్రి పురూరవరెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు. ఆమెకు పుష్పగుచ్చం అందచేసి, శుభాకాంక్షలు తెలిపారు. గాంధీలో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న పార్కింగ్, మురుగునీటి సమస్య, మార్చురీ దుర్వాసన, గుండె సంబంధిత డాక్టర్ ల కొరత లాంటి సమస్యలు పరిష్కరించాలని సూపరింటెండెంట్ ను కోరారు. ఆయన వెంట స్థానిక బీజేపీ నాయకులు గుంటి సత్యనారాయణ, చంద్రపాల్ రెడ్డి, కిరీటా, మంచాల గోపి, పిట్ల శ్రీనివాస్, అన్నెపాక స్వామి ఉన్నారు.

## ఎబివిపి ఓయూ శాఖ ఆధ్వర్యంలో డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జలపతికి వినత పత్రం

ఏ ఎం న్యూస్ ఓయూ:



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉస్మానియా యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జలపతి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు దృహన్, శివశంకర్ మాట్లాడుతూ పీ.జీ విద్యార్థులు విద్యార్థుల అడ్మిషన్ కోసమై సెల్ఫ్ రిపోర్టింగ్ కి గడువు ముగుస్తున్న తరుణంలో దసరా సెలవుల అనంతరం ఉండడం వల్ల కాలేజీలో ఫ్యాకల్టీ లేక కొందరు అనివార్య కారణాలవల్ల రాలేక ఇబ్బంది పడ్డారని కావున కాలేజీ సెల్ఫ్ రిపోర్టింగ్ కి గడువు పెంచాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

## దొంగగా మారిన ఫిజియో థెరఫిస్టు

ఏ ఎం న్యూస్ ఓయూ:




ఓ ఫిజియో థెరఫిస్టు తన వృత్తిని వదిలి తాళం వేసి ఉన్న ఇండ్లలను టార్గెట్ చేసి దొంగతనాలు చేయడం ప్రవృత్తిగా మార్చుకుని కటకటాల పాలైన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. ఈ మేరకు మంగళవారం ఓయూలో ఏసిపి జగన్, ఇన్స్పెక్టర్ అప్పల్ నాయుడు వివరాలను వెల్లడించారు. వరంగల్ జిల్లాకు చెందిన ఎం. బాల ధీరజ్ (30) ఫిజియోథెరఫిస్టు ప్రస్తుతం నాచారం లోని కాకతీయ నగర్లో నివాసం ఉంటున్నాడు. గత నెల 27న రాత్రి తార్నాక స్ట్రీట్ నెంబర్ 1లో ఓ ఇంటి వారందరూ తమ కొడుకు, కోడలిని దింపడానికి శంషాబాద్ ఎయిర్పోర్టుకు వెళ్లారనీ, తిరిగి తెల్లవారుజామున ఇంటికి చేరుకోగా ఇంట్లో తన కొడుకు బెడ్రూం తెరిచి ఉండటాన్ని గమనించిన ఆ ఇంటి యజమాని అనుమానం వచ్చి వెళ్లి చూడగా ఇంట్లోని బీరువా లాకర్ బాక్స్ క్రిందపడి ఉందనీ, ఇంకా వస్తువులన్ని చెల్లాచెదురుగా పడి ఉన్నాయనీ, ఇంట్లోని బంగారు అభరణాలు దొంగిలించ బడ్డాయనీ గుర్తించి వెంటనే బాదితుడు ఓయూ పోలీసులనీ ఆశ్రయించాడని, దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుని గుర్తించి ఈనెల 6న నిందితునని పట్టుకున్నామని, నిందితుని వద్ద నుండి దాదాపు 14.5 తులాల బంగారు ఆభరణాలను స్వాదీనం చేసుకుని నిందుతున్ని అరెస్టు చేసి రిమాండ్ తరలించామన్నారు.

## ఓయూ ప్రాంతంలో యువకుడి మృతదేహం

ఏ ఎం న్యూస్ ఓయూ:



ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓయూ ప్రాంతంలో ఓ యువకుడు (20) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హబ్సిగూడ పి అండ్ టి కాలనీ వెనుక వైపు గల ఓయూ పరిధిలోని చెరువు ప్రాంతంలో మంగళవారం యువకుడి మృతదేహాన్ని గుర్తించారు. మృతుడు హబ్సిగూడ పి అండ్ టి కాలనీకి చెందిన ఎండి ఖాదర్ ఖాజా గా గుర్తించామన్నారు. ఖాదర్ పుట్టుకతో చెవిటి, మూగవాడనీ, ఈ నెల 4వ తేదీన కనిపించకుండా పోయాడని మిస్సింగ్ కేసు నమోదు అయిందన్నారు. చెరువు వద్ద యువకులు మృతదేహం గుర్తించడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు తెలుపుతామని చెప్పారు.

Mana Cinemalu

# కమల్, రజనీ మల్టీస్టారర్ మూవీ

## తాను దర్శకత్వం వహించడం లేదన్న ప్రదీప్ రంగనాథ్

అగ్ర కథానాయకులు రజనీకాంత్, కమల్‌హాసన్ 46 ఏళ్ల తర్వాత కలిసి స్క్రీన్ పంచుకోనున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ అధికారికమైనప్పటినుంచి దీనికి సంబంధించిన అనేక వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కోలీవుడ్ దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా దీనిపై ఆయన స్పందిస్తూ... తాను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాదని తెలిపారు. ఆ సినిమాకు నాకు దర్శకత్వం ఆఫర్ వచ్చిందో, లేదో కూడా నేను చెప్పను. కానీ, నేను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాదు. ఎందుకంటే ప్రస్తుతం దర్శకత్వం మీద కంటే యాక్టింగ్ మీదే ఫోకస్ పెట్టాలనుకుంటున్నాను. కమల్-రజనీకాంత్ మల్టీస్టారర్ గురించి ఇంతకంటే ఏం చెప్పలేనని అన్నారు. నేను రజనీకాంత్‌కు వీరాభిమానిని. ఇప్పటివరకూ విడుదలైన ఆయన సినిమాలు మొదటిరోజు మొదటి ఆట చూశాను. 'డ్రాగన్' విడుదలయ్యాక ఆయన నన్ను ప్రశంసించారు. ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ప్రదీప్ తెలిపారు. ఇటీవల జరిగిన సైమా అవార్డుల వేడుకలో కమల్‌హాసన్ ఈ మల్టీస్టారర్ గురించి అధికారికంగా వెల్లడించారు. 'మీరు, రజనీకాంత్ కాంబినేషన్‌లో ఓ సినిమాను ఆశించవచ్చా' అని వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికర సమాధానమిచ్చారు. ప్రేక్షకులు మా కాంబినేషన్‌ను ఇష్టపడితే మంచిదే కదా.. వారు సంతోషంగా ఉంటే మాకూ ఆనందమే. మేమిద్దరం కలిసి నటించాలని ఎన్నోఏళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాం. కానీ, ఇన్ని రోజులు అది కుదర్లేదు. త్వరలోనే మీ ముందుకు కలిసిరానున్నాం. అది మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తుందని స్పష్టంచేశారు. దీంతో ఈ బిగ్ మల్టీస్టారర్ అధికారికమైంది.



# కార్తికేయ తొలిహీరో.. అల్లరి నరేశ్



మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన 'కార్తికేయ' చిత్రం కోసం తొలుత అల్లరి నరేశ్‌ను అడిగారట. ఆయనను ఉద్దేశించి కథను సిద్దం చేసుకున్నట్లు చందు మొండేటి తెలిపారు. ఈ సినిమా నిఖిల్ చేయగా టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్ సెట్ చేసింది. హీరో నిఖిల్ కెరీర్‌లో బి÷-గగెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. సుమారు రూ.6 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ సినిమా దాదాపు రూ.20 కోట్లు వసూళు సాధించింది. ముందుగా ఈ కథను దర్శకుడు చందూ మొండేటి.. నరేశ్‌కే వినిపించారు. స్టోరీ తనకు బాగా నచ్చినా ఒక్క కారణంతో ఆయన ఈ చిత్రంలో నటించేందుకు అంగీకరించలేదు. అదేంటంటే.. సుబ్రహ్మణ్యపురం అనే గ్రామంలో సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో పాములు ఎక్కువగా కనిపించిన సంగతి తెలిసిందే. ఆ సన్నివేశాలే ఈ సినిమాకి కీలకం. వ్యక్తిగతంగా తనకు పాములంటే భయపడడం వల్ల నరేశ్ ఆ సినిమాని తిరస్కరించారట. ఓ ఇంటర్వ్యూలో ఆయనే ఈ వివరాలు పంచుకున్నారు. బయటేకాదు సినిమాల్లో కనిపించే పాముల దృశ్యాలను చూసినా ఇప్పటికీ భయపడతానన్నారు. ఈ సినిమాకి సీక్వెల్‌గా 'కార్తికేయ 2' రూపొందింది. 'కార్తికేయ' పార్ట్ 2 నిఖిల్‌కి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చింది. ఒకవేళ అల్లరి నరేశ్ 'కార్తికేయ'లో నటించి ఉంటే అప్పటి నుంచే ఆయన సీరియస్ కథల్లో కనిపించేవారేమో. సీరియస్ లుక్‌లో ప్రేక్షకులు తనని అంగీకరిస్తారా, లేదా? అనే సందేహానికి 'మహర్షి' చిత్రంలో పోషించిన రవిశంకర్ పాత్ర జవాబుగా నిలిచిందని, ఆ క్యారెక్టరే పవర్‌ఫుల్ స్టోరీల్లో నటించేందుకు ధైర్యాన్నిచ్చిందని నరేశ్ మరో సందర్భంలోనూ పంచుకున్నారు. వరుసగా యాక్షన్ తరహా స్జబెక్ట్‌లకే పరిమితం కాకుండా కామెడీ సినిమాలూ చేస్తుంటానని చెప్పారు.

# అప్పుడే ఓటిటిలోకి ఇడ్లీ కొట్టు




తమిళ స్టార్ హీరో ధనుష్ ఇటీవల ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామా తెలుగులో ఇడ్లీ కొట్టు. అక్టోబర్ 1న దసరా కానుకగా విడుదలైన ఈ సినిమా మొదటి షో నుంచే థియేటర్లలో మంచి హిట్ టాక్ దక్కించుకుంది. విమర్శకుల ప్రశంసలు, ప్రేక్షకుల ఆదరణ ? రెండింటిని సొంతం చేసుకుంది. ఇక తాజాగా ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ఎంట్రీకి సిద్ధమవుతున్నట్టు టాక్ నడుస్తోంది. రిలీజ్ అయిన నెల రోజుల్లోపే డిజిటల్ ప్రీమియర్‌కి వస్తుందన్న వార్త ఫ్యాన్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న దాని ప్రకారం, ఇడ్లీ కడై ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకొగా. ఈ సినిమా అక్టోబర్ 29 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుందని టాక్ వినిపిస్తోంది. అంటే, థియేటర్లలో ఇంకా రన్ అవుతున్నప్పుడే డిజిటల్ ఎ÷-లాట్‌ఫార్మ్‌కి రావడం పెద్ద సర్ప్రైజ్. ఇక ధనుష్ కేవలం హీరోగానే కాకుండా రైటర్, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌గా కూడా పనిచేయడం ఈ మూవీకి మరింత హైప్ తెచ్చింది. అరుణ్ విజయ్, సత్యరాజ్, సముద్రఖని, నిత్యా మీనన్, షాలిని పాండే వంటి స్టార్స్ ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. గ్రామీణ నేపథ్యంలో నడిచే ఈ కథలో ధనుష్ 'మురుగన్' పాత్రలో కనిపిస్తాడు. కుటుంబ వారసత్వాన్ని కాపాడుకోవడం, ఆధునిక ఆశయాలను నెరవేర్చుకోవడం మధ్య కన్‌ఫ్యూజ్ అయ్యే యువకుడి ఎమోషనల్ జర్నీని ఈ సినిమా చూపిస్తుంది. చివరికి తన మూలాలను తిరిగి చేరుకునే మురుగన్ పాత్రలో ధనుష్ నేచురల్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. తిరుచిత్రంబలం తర్వాత నిత్యా మీనన్‌తో ఆయన జోడీ ఈ సినిమాకు మరో హైలైట్. జివి ప్రకాష్ మ్యూజిక్ కూడా సినిమాకు బలంగా నిలిచింది. మొత్తంగా, థియేటర్లలో బజ్ క్రియేట్ చేసిన ఇడ్లీ కడై ఇప్పుడు ఓటీటీ లోనూ అదే మంత్రాన్ని కొనసాగించనుంది.

# కాంతారా మూవీకి క్రికెటర్ రాహుల్ ఫిదా



రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ సినిమాపై సినీ, రాజకీయ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఈ మైథలాజికల్ ఫిల్మ్‌కు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఫిదా అయ్యారు. తన ఇన్‌స్టా స్టోరీలో దీనిపై పోస్ట్ పెట్టారు. కాంతార చాప్టర్ 1 చూశాను. మరోసారి రిషబ్ తన ప్రతిభతో మేజిక్ చేశారు. మంగుళూరు ప్రజల నమ్మకాన్ని తెరపై అద్భుతంగా చూపించారని కేఎల్ రాహుల్ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌కు కాంతార టీమ్ స్పందించింది. ఇది చూశాక ఎంతో గర్వంగా ఉందని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇది టీమ్ అందరికీ నిజంగా విన్నింగ్ మూమెంట్ అని పేర్కొంది. కేఎల్ రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపింది. కేఎల్ రాహుల్ తనకు 'కాంతార' సినిమా అంటే ఎంతో ఇష్టమని ఇటీవల చెప్పిన విషయం తెలిసిందే. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై ఢిల్లీ క్యాపి టల్స్ విజయం సాధించిన తర్వాత రాహుల్ చేసుకున్న సెలబ్రేషన్స్ నెట్టింట వైరల్ అయ్యాయి. దీనిపై కేఎల్ స్పందిస్తూ.. మ్యాచ్ గెలిచాక సెలబ్రేషన్స్ నా ఫేవరెట్ సినిమాల్లో ఒకటైన 'కాంతార' స్ఫూర్తితో చేశాను. నేను ఇక్కడ ఆడుతూ పెరిగాను అని చెప్పడం నా సెలబ్రేషన్స్ ఉద్దేశం అని తెలిపారు.

# జ్యువెలరీ యాడ్ ఫిల్మ్‌లో బాలయ్య కూతరు తేజశ్విని

టాలీవుడ్ లో స్టార్ హీరోల కొడుకులు హీరోలుగా వెండితెరపై ఎంట్రీ ఇస్తారు కానీ వారి డాటర్స్ మాత్రం స్క్రీన్ పై కనిపించడం అరుదు. గతంలో సూపర్ స్టార్ కృష్ణ కూతరు మంజుల హీరోయిన్ గా బాలయ్య సరసన చేయబోతోంది అంటే ఫ్యాన్స్ చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. అందుకే చాలా వరకు హీరోల డాటర్స్ స్క్రీన్ పై కనిపించేందుకు ఇష్టపడరు. ప్రస్తుతం స్టార్ హీరోలైన చిరు, బాలయ్య డాటర్స్ నిర్మాతలుగా రాణిస్తున్నారు. వెంకీ డాటర్స్ సినిమాలు దూరంగా ఇతర రంగాలలో రాణిస్తున్నారు. కానీ బాలయ్య చిన్న కూతురు నందమూరి తేజశ్విని ఇప్పుడు కెమెరా ముందుకు వస్తోంది. ప్రస్తుతం అఖండ 2 కు సహ నిర్మాతగా కూడా తేజు వ్యవహరిస్తోంది. ఇన్నిరోజులు తండ్రి బాలయ్య సినిమాల వ్యవహారాలు చూస్తూ వస్తున్న తేజు ఇప్పుడు కేమెరా ముందు నటించింది. హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్‌కు నందమూరి తేజస్విని బ్రాండ్ అంబాసిడర్ గా వ్యహరిస్తోంది. ఇటీవలే హైదరాబాద్‌లో ఈ యాడ్ షూట్ కూడా ఫినిష్ చేసారు తేజస్విని. ఈ జ్యువెలరీ బ్రాండ్ మరియు ఇతర ప్రమోషన్స్ గురించి మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.